


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శనివారం** ఫిబ్రవరి 10,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - శుక్ల పక్షంతిథి:పాడ్యమి తె3.27 వరకువారం:శనివారం (స్థిరవాసరే) నక్షత్రం:ధనిష్ఠ రా11.01 వరకు యోగం:వరీయాన్ సా5.04 వరకు కరణం:కింస్తుఘ్నం సా4.34 వరకు తదుపరి బవ తె3.27 వరకువర్జ్యం:తె5.42నుండిదుర్ముహూర్తము:ఉ6.33 - 8.04

అమృతకాలం:మ1.15 - 2.45

రాహుకాలం:ఉ9.00 - 10.30

యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 138 వైఎస్ఆర్/కడప శనివారం 10 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 138 YSR/KADAPA Saturday, 10 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# భిన్నత్వంలో ఏకత్వం.. విభజనకు లేదు ఆస్కారం

## శ్రీల ప్రభుపాద 150వ జయంతిలో మోదీ



దిల్లీ: ఫిబ్రవరి 09 (తరణం బ్యూరో)భిన్నత్వంలో ఏకత్వం అనేదే మన మంత్రమని, దానిలో విభజనకు ఆస్కారమే లేదని ప్రధాని నరేంద్రమోదీ ఉద్ఘాటించారు.ఆధ్యాత్మిక గురువు, గౌడీయ మిషన్ వ్యవస్థాపకుడు శ్రీల ప్రభుపాద 150వ జయంతిని పురస్కరించుకుని గురువారం దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'దేశం పురోగమిస్తున్నకొద్దీ అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం కలిసే ప్రయాణిస్తాయి. ఒకపక్క అయోధ్య, మధుర-బృందావనం రూపురేఖలు మార్చుకుంటుంటే మరోపక్క వందేభారత్ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 15వ శతాబ్దికి చెందిన చైతన్య మహాప్రభుకు శ్రీకృష్ణుడంటే మిక్కిలి ఆరాధన. ఆధ్యాత్మిక ప్రక్రియను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చిన ఖ్యాతి ఆయనదే. ఆనందంతో దైవాన్ని చేరుకునే మార్గాన్ని ఆయన చూపించారు. ఎంతో భక్తితో జీవిస్తున్నా నాకు నేను ఒక దశలో ఏదో తెలియని శూన్యాన్ని అనుభవించాను. భజన కీర్తనలతో మళ్లీ ఆనందాన్ని పొందాను. చైతన్య మహాప్రభు సంప్రదాయ శక్తి ఏమిటో వ్యక్తిగతంగా నాకు తెలుసు. ఆయన కీర్తన వినగానే ఒక ప్రధానిగా కాకుండా ఒక భక్తునిగా నేను చప్పట్లు కొడుతున్నా' అని మోదీ చెప్పారు.మానవాళి సంక్షేమానికి దారిచూపిస్తున్న భక్తి'విజ్ఞానాన్ని, పరిశోధనను సంయుక్తంగా ముందుకు తీసుకువెళ్తున్న ప్రస్తుత యువత.. తమ సంస్కృతిని సగర్వంగా తలకెత్తుకుంటున్నారు. దేశానికి యువత నేతృత్వం వహిస్తున్నప్పుడు వారు చందమామపైకి రోవర్‌ను దింపగలరు, ఆ ప్రాంతానికి శివశక్తి అనే పేరు పెట్టడం ద్వారా సంప్రదాయాలను కాపాడగలరు. ఆధ్యాత్మికతతో పాటు అంకురాల ప్రాధాన్యం వారికి తెలుసు. కాశీ, అయోధ్యలాంటిచోట్లకు వస్తున్నవారిలో యువ సందర్శకులు ఎక్కువ. భక్తి అంటే నైరాశ్యం కాదు. అదొక నమ్మకం.. విశ్వాసం. మానవాళి కోసం పనిచేయడానికి అది దారితీస్తుంది. ఈ స్ఫూర్తి వల్లనే మన దేశం ఎన్నడూ సరిహద్దుల విస్తరణకు ఏ దేశంపైనా దాడికి వెళ్లలేదు. స్వాతంత్ర్యోద్యమంలోనే కాకుండా దేశానికి సవాల్ ఎదురైన ప్రతి సందర్భంలో సాధుపుంగవులు అమూల్యమైన పాత్ర పోషించారు. చక్కని దిశానిర్దేశం చేశారు' అని మోదీ కొనియాడారు. ఆధ్యాత్మిక గురువుపై స్మారక తపాలా బిళ్లను, ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు.

# ఢిల్లీలో రైతుల నిరసన ర్యాలీలో ఉద్రిక్తత

## పార్లమెంట్‌ను ముట్టడించేందుకు యత్నం

## సరిహద్దుల్లో అడ్డుకున్న పోలీసులు



నోయిడా: ఫిబ్రవరి 09 (తరణం బ్యూరో)వేలాది మంది రైతుల ర్యాలీ, నిరసన హోరుతో ఢిల్లీ శివార్లు గురువారం దద్దరిల్లాయి.ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడా, గ్రేటర్ నోయిడా ప్రాంతాలకు చెందిన రైతులు ఢిల్లీలో పార్లమెంట్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించారు. పార్లమెంట్ దిశగా దూసుకెళ్తుండగా పోలీసులు ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. అభివృద్ధి ప్రాజెక్టుల కోసం సేకరించిన తమ భూములకు పరిహారం పెంచాలని రైతులు చాలా ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు.భూములు తీసుకొని అభివృద్ధి చేసిన ప్లాట్లలో పది శాతం రెసిడెన్షియల్ ప్లాట్లు తమకు ఇవ్వాలని లేదా వాటికి సమానమైన పరిహారం చెల్లించాలని 2019 నుంచి ఉద్యమం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో పోరాటం ఉధృతం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారతీయ కిసాన్ సభ ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ వరకు ర్యాలీ తలపెట్టారు.దాదాపు 100 గ్రామాల నుంచి వేలాది మంది రైతులు తరలివచ్చారు. వీరిలో వృద్ధులు, మహిళలు సైతం ఉన్నారు. గురువారం మధ్యాహ్నం మహామాయ ఫ్లైఓవర్ నుంచి ర్యాలీగా బయలుదేరారు. చిల్లా సరిహద్దు వద్ద పోలీసులు భారీగా మోహరించారు. స్థానికంగా 144 సెక్షన్ విధించారు. నిరసకారులను అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఉద్రిక్తత నెలకొంది. దీంతో నోయిడా-గ్రేటర్ నోయిడా ఎక్స్‌ప్రెస్ రహదారితోపాటు పలు మార్గాల్లో భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

# భారత్-మయన్మార్ సరిహద్దుల్లో స్వేచ్ఛా సంచారం బంద్



ఢిల్లీ: ఫిబ్రవరి 09 (తరణం బ్యూరో)భారత్-మయన్మార్ మధ్య ఫ్రీం మూమెంట్ రెజీమ్(ఎంఎంఆర్)ను రద్దు చేయనున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. దేశ అంతర్గత భద్రత, ఈశాన్య రాష్ట్రాల జనాభా నిర్మాణ పరిరక్షణ కోసం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ఎఫ్ఎంఆర్‌ను తక్షణమే రద్దు చేయాలంటూ హోం శాఖ అందజేసిన ప్రతిపాదనపై అంతర్గత వ్యవహారాల విభాగం చర్యలు తీసుకుంటోందని అమిత్ షా చెప్పారు.ఎఫ్ఎంఆర్ ఫలితంగా రెండు దేశాల సరిహద్దుల్లోని 16 కిలోమీటర్ల భూభాగంలో ఎటువంటి పత్రాలు అవసరం లేకుండా సంచరించే వెసులుబాటు ఉంది. భారత్-మయన్మార్‌లు సుమారు 1,643 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును కలిగి ఉన్నాయి. యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా 2018 నుంచి తీసుకువచ్చిన ఎఫ్ఎంఆర్ విధానం ప్రస్తుతం మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌లలో అమల్లో ఉంది. సరిహద్దుల్లో కంచె నిర్మించాలంటూ ఇంఫాల్ లోయలో ఉండే మైతీలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఎఫ్ఎంఆర్‌ను అవకాశంగా తీసుకుని ఉగ్రవాదులు దేశంలోకి యథేచ్ఛగా ప్రవేశిస్తున్నారని, డ్రగ్స్ వ్యాపారం సాగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

# ప్రధాని మోదీ జన్మతః ఓబీసీ కాదు

## కాంగ్రెస్ నేత రాహుల్ వ్యాఖ్య



ఝార్సుగూడ(ఒడిశా): ఫిబ్రవరి 09 (తరణం బ్యూరో)ప్రధాని మోదీ జన్మతః ఇతర వెనుకబడిన వర్గం(ఓబీసీ)వ్యక్తి కాదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు.తనను తాను ఓబీసీ అని చెప్పుకుంటూ ప్రజలను మోదీ తప్పుదోవ పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. మోదీ ఘాంచి కులంలో పుట్టారని, 2000 సంవత్సరంలో గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం ఈ కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చిందని వివరించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా గురువారం రాహుల్ గాంధీ ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన సభలో మాట్లాడారు. గుజరాత్‌కు ముఖ్యమంత్రి అయ్యాక మోదీయే ఈ కులాన్ని ఓబీసీలో చేర్చారు. ఈ దృష్ట్యా, మోదీ పుట్టుకతోనే ఓబీసీకి చెందిన వ్యక్తి కారని పేర్కొన్నారు.అంతకుముందు, మోదీది తెలి కులమని పేర్కొన్న రాహుల్ ఆ తర్వాత తన ఉద్దేశం ఘాంచి కులమంటూ వివరణ ఇచ్చారు. దేశంలో సామాజిక న్యాయం సాధించకుండా ప్రధాని మోదీ కులగణనను ఎప్పటికీ చేపట్టలేరని రాహుల్ చెప్పారు. ఓబీసీలతో కరచాలనం చేయని మోదీ బిలియనీర్లను మాత్రం ఆలింగనం చేసుకుంటారని విమర్శించారు. 'ఒడిశాలోని గిరిజనుల భూములను లాగేసుకునేందుకు కుట్ర జరుగుతోంది. రాష్ట్రంలోని అధికార బీజేడీ, బీజేపీల మధ్య పీ, డీ తేడా మాత్రమే ఉంది. మిగతాదంతా సేమ్ టూ సేమ్. ఒకే నాణేనికి ఈ పార్టీలు రెండు పార్శ్వాలు'అని రాహుల్ పేర్కొన్నారు. ఒడిశాలో సుమారు 200 కిలోమీటర్ల మేర సాగిన జోడో యాత్ర గురువారం ఛత్తీస్‌గఢ్‌లోకి ప్రవేశించింది.

# ఏపీలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలకు వైఎస్ పేరు

## కేంద్రం నిధులిచ్చే 3 కళాశాలలకూ

## అదే నామంసొంత ఆస్తుల్లా తన లేదా తండ్రి

## పేరు పెడుతున్న జగన్



అమరావతి: ఫిబ్రవరి 09 (తరణం బ్యూరో)రాష్ట్రంలో అనేక పథకాలకు తన పేరో లేక తన తండ్రి పేరో పెట్టుకుంటున్న జగన్ ఇప్పుడు వైద్య కళాశాలలనూ వదల్లేదు.కొత్తగా ఏర్పాటు చేసిన 17 వైద్య కళాశాలలకు మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి (వైఎస్సార్) పేరు పెడుతూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏదైనా సంస్థకు లేదా నిర్మాణానికి భారీగా విరాళం ఇస్తేనో.. భూములు దానంగా ఇస్తేనో వారి పేర్లు పెడతారు. కానీ, ప్రజలు కట్టే పన్నుల సొమ్ముతో నిర్మిస్తున్న కళాశాలలకు జగన్..సొంత ఆస్తుల్లా తన తండ్రి వైఎస్ పేరు పెట్టారు. ఇప్పటికే ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి రాజశేఖరరెడ్డి పేరు పెట్టారు. దానిపై ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఏకంగా 17 వైద్య కళాశాలలకు ఆయన పేరుపెట్టారు.నిజానికి పిడుగురాళ్ల, పాడేరు, మచిలీపట్నంలో నిర్మిస్తున్న వైద్య కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్యశ్రీకి కేంద్రం నిధులు ఇస్తున్నా మోదీ ఫొటో కూడా పెట్టకపోవడం ఏమిటని ఇటీవల కేంద్రమంత్రి ఒకరు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు రూ. 1,500 కోట్ల నిధులు ఆపేస్తామని కేంద్రం హెచ్చరించింది. దీంతో దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మోదీ చిత్రం, కేంద్ర ఆరోగ్యశాఖకు చెందిన చిహ్నాన్ని పెట్టింది. తాజాగా కేంద్ర నిధులతో నిర్మిస్తున్న కళాశాలలకు వైఎస్ నామకరణం చేసింది. వైఎస్ ఉమ్మడి ఏపీలో సీఎంగా ఉన్న సమయంలో వైద్యం కోసం ఎంతో కృషి చేసినందున ఆయన పేరు పెడుతున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సీఎం రేవంత్‌తో పట్నం మహేందర్‌రెడ్డి దంపతుల భేటీ

## వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరతాం: సునీతారెడ్డి



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత. చిత్రంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్, న్యూస్‌టుడే-తాండూరు: ఫిబ్రవరి 09 (తరణం బ్యూరో)మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన సతీమణి, వికారాబాద్ జడ్పీ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయన నివాసంలో భేటీ అయ్యారు.రేవంత్‌కు పట్నం దంపతులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి కుమారుడు రినీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.మహేందర్‌రెడ్డితో పాటు తాను, తమ అనుచరవర్గం వారం రోజుల్లో కాంగ్రెస్‌లో చేరతామని సునీతారెడ్డి గురువారం రాత్రి 'న్యూస్‌టుడే'కు తెలిపారు. దిల్లీ లేదా హైదరాబాద్ వేదికగా పార్టీలో చేరాలా, జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి చేరాలా అనే విషయమై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్‌లో చేరడం మాత్రం ఖాయమని స్పష్టంచేశారు. శాసనసభ ఎన్నికలకు ముందే మహేందర్‌రెడ్డి, సునీతారెడ్డిలు కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరిగినా.. వారు భారాసలోనే కొనసాగారు. ఆ ఎన్నికల్లో తాండూరు భారాస టికెట్‌ను మహేందర్‌రెడ్డి ఆశించారు. అయితే అధిష్ఠానం రోహిత్‌రెడ్డికి టికెట్ కేటాయించింది. మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చింది. సునీతారెడ్డి కాంగ్రెస్ నుంచి చేవెళ్ల ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది.భారాసలోనే కొనసాగుతా: పట్నం నరేందర్‌రెడ్డికోస్గి న్యూటౌన్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, సునీతారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన విషయం తాను మీడియాలో చూశానని, తనకు వారు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, భారాస నేత పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ఎవరి ఇష్టాలు వారివన్నారు. వారికి చేవెళ్ల ఎంపీ టికెట్ ఇస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చినట్టు ఉందన్నారు. అందుకే సీఎంని కలిసి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. తాను మాత్రం భారాసలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరుదామని మహేందర్‌రెడ్డి తనతో చర్చించారని.. తాను తిరస్కరించానని చెప్పారు.

10.02_Thur-Tharanam 1-8.qxd 2/9/2024 7:30 PM Page 2



# నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే జనసేన లక్ష్యం

## జనసేన పార్టీ నాయకులు



రాజంపేట.ఫిబ్రవరి.9 (తరణం ప్రతినిధి) రాజంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే జనసేన పార్టీ లక్ష్యం అని జనసేన పార్టీ నాయకులు సింగంశెట్టి నరేంద్ర అన్నారు. శుక్రవారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో రాజంపేట పట్టణంలో "జనంలో జనసేన" కార్యక్రమం సరస్వతీ పురం, కొలిమివీధి, బంద్రాళ్లవీధి లలో జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర జనసైనికులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను ప్రజలకు వివరించి కరపత్రాలను పంచడం జరిగింది.జనమ లో జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను రానున్న

ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు సింగంశెట్టి నరేంద్ర భరోసా ఇచ్చారు. అనంతరం సీనియర్ రాజకీయ నాయకులు కె.ప్రభాకర్ రాజుని ఆయన నివాసంలో కలిసి రాబోవు ఎన్నికలలో వారిని యల్లటూరు శ్రీనివాసరాజు కి మద్దతు ఇవ్వమని కోరడజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రభాకర్, పలుకూరి శంకర్,కె.ఆర్, కత్తిసుబ్బరాయుడు, వర్మ, హరి ,చల్లాసుధ, సుబ్రహ్మణ్యం, కిష్టయ్య, అఫ్రోజ్, అబ్బిగారి గోపాల్, మౌల, భీమినేని రమేష్, శంకరరాజు, అన్నమయ్య, రఘు, కళ్యాణ్, రమేష్, దినేష్, మునిరాజ్, గాజుల శ్రీహరి, వీరమహిళలు శాంతకుమారి, కళావతి, సుప్రియ, అర్చన, విజయ, పద్మ, సుబ్బమ్మ, జయ, శివపార్వతి, మీనాక్షి, సుబ్బలక్ష్మి, లక్ష్మీ దేవి, రత్నమ్మ, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల మహా పాదయాత్ర భక్తులకు స్వాగతం పలికిన జడ్పీ చైర్మన్ ఆకేపాటి



రాజంపేట ఫిబ్రవరి 9 (తరణం ప్రతినిధి) రాజంపేట మండలం ఊటుకూరు దగ్గర తెలంగాణ రాష్ట్రం భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, ఆమె భర్త భూపాలపల్లి మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి తిరుమల మహా పాదయాత్ర సందర్భంగా ఊటుకూరు గ్రామం చేరుకోవడంతో వారికి ఘన స్వాగతం పలికిన జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి.అనంతరం వారికి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డీవో ఈశ్వరయ్య, రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పోలి మురళి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథ రెడ్డి, జిల్లా పరిషత్ మెంబర్ దాసరి పెంచలయ్య, స్థానిక ఎంపీటీసీ పార్టీ నాయకుడు ఈనాడు శ్రీనివాసరాజు, ఆదేశాల అనంతపల్లి కుమార్ రెడ్డి, బుదుగుంట పల్లి అమర తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

## అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి



బద్వేలు, ఫిబ్రవరి 9 తరణం ప్రతినిధిభారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటినుండి భారతదే శాన్ని సుదీర్ఘంగా పాలించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది నాయకులు ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రి అయి కీర్తి గడించారని అన్నారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు.కడప జిల్లా బద్వేల్ పట్టణం ఆర్ అండ్ బి బంగ్లాలో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎండి విజయ జ్యోతి ఎంపికైన సందర్భంగా ఆమె మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి నన్ను సాదరంగా ఆహ్వానించినందుకు ఏఐసీ పార్టీ పెద్దలకు పిసిసి మీడియా చైర్మన్ ఎన్ తులసి రెడ్డి, పిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి జకరయ్య, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్సీ సత్తార్, కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్ర ఉద్యమం నుంచి జాతీయ పార్టీగా కాంగ్రెస్ ఉందని కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది మహా నాయకులను తయారు చేసిందని ప్రజలకు మంచి పరిపాలన అందించిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అచ్యుత రాజు,చిన్నపురెడ్డి, మహబూబాషా షరీఫ్, బండి జకరయ్య, తదితరులు పాల్గొన్నారు

# పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**- 10వ తరగతి మాదిరి ప్రశ్నా పత్రాల ఆవిష్కరణలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.**





రాయచోటి ఫిబ్రవరి 09 తరణం ప్రతినిధి విద్యార్థులు చిన్ననాటి నుండి ఇతరులతో పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల కోసం తయారుచేసిన మాదిరి ప్రశాపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐయుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజ్ఞా వికాస పరీక్ష ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడానికి పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం కావాలో తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఎక్కువ కావడం వల్ల ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విద్యాలయాలు ప్రైవేట్, కార్పొరేట్ కంటే మెరుగైన వసతులు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. కాబట్టి నాణ్యమైన విద్య కోసం విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శెట్టిపల్లి సాయికుమార్, ఉపాధ్యాయులు రవిశంకర్, విజయ సారధి రెడ్డి, శంకరయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ కు ఇండియా అచీవర్ అవార్డు ప్రధానము



రాయచోటి ఫిబ్రవరి09 తరణం ప్రతినిధి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆల్లూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజషన్ వారు తెలుగు రాష్ట్రలల్లలో పలు సేవా కార్యక్రమాలు చేయు వారికి అవార్డ్స్ ప్రధానం చెయ్యడం భాగములో అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం నాయబ్ సాబ్ వీధి కి చెందిన సయ్యద్ అలాఉ ద్దీన్ గారి కుమారులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారు చేస్తున్న విశ్రుత్తనంగా జాతీయ స్థాయి సేవా కార్యక్రమము లు రక్తదానము అలాగే రక్తదానం మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చెయ్యడం అన్నదానము సేవా కార్యక్రమాలు పేదలకు సహాయం చెయ్యడం ఇలాంటి సేవా కార్యక్రమములు చేస్తున్న ప్రముఖ సంఘా సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ గారికి ఇండియన్ అచీవర్ అవార్డు ప్రధానం చెయ్యడం జరిగింది రాయచోటి కి చెందిన యువకుడు కి ఇలాంటి జాతీయా స్థాయిలో అవార్డ్ లు రావడం రాయచోటి ప్రజానికం కు గర్వాంగా గాను సంతోషం కర విషయం హర్షించతగ్గ విషయం అని వ్యక్తం చేస్తున్నారు

# ప్రజలు ఆశీర్వదిస్తే వలస పల్లె ను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా.

**మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్.**
**రానున్న ఎన్నికల్లో టిడిపి మాటలకు మోసపోవద్దు.**
**ఇచ్చిన హామీలను అమలు చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి.**
**మాజీ ఎమ్మెల్సీ లు దేశాయ్ తిప్పా రెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి.**



మదనపల్లె ఫిబ్రవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే వలస పల్లె గ్రామ పంచాయతీ ని ను దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నిస్సార్ అహ్మద్ హామీ ఇచ్చారు. శుక్రవారం మదనపల్లి మండలం వలస పల్లె గ్రామ పంచాయతీ లో స్థానిక రామాలయం వద్ద వైఎస్ఆర్సిపి సమావేశం స్థానిక సర్పంచ్ జి. సరస్వతమ్మ కుమారుడు నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సి బి. నరేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, సర్పంచ్ శరత్ రెడ్డి, కౌన్సిలర్లు ముబీనా సలీం, రామిశెట్టి శివయ్య, ప్రసాద్, స్థానిక సంస్థ ల ప్రజా ప్రతినిధులు మరియు జన్నే రాజేంద్ర నాయుడు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు నాగరాజ రెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా కార్యకర్తలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం సేవలందించిన దానికి గ్రామపంచాయతీ లో 15 మంది పై బైండవర్ కేసులు పెట్టి వైసిపి బహుమతిగా ఇచ్చిందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు కార్యకర్తలను గుర్తించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ వలసపల్లి పరిసరాల్లో తమ భూములు ఉన్నందువల్ల ఈ గ్రామంతో మంచి అవినాభావ సంబంధాలు ఉన్నాయని ప్రజలు ఆశీర్వదించి తనను ఎమ్మెల్యే గా, ఎంపీ గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని గెలిపిస్తే అన్ని సమస్యలను అధిగమించి దత్తత తీసుకొని గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడానికి సేవలందిస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా తీర్చి దిద్దుతానన్నారు. డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వలసపల్లెకు తన చేతనైన సహకారం అందించాలని గుర్తు చేశారు. వైకాపాకు ఆయువు పట్టు వలసపల్లె అన్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రతి కుటుంబం సొంత కుటుంబంగా భావిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ప్రజలు త్వరలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నిస్సార్ అహ్మద్ ను, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఓటు వేసి ఆశీర్వ దించాలని కోరారు. బి. నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష తెలుగుదేశం అధికారంలో ఉన్న సమయంలో జన్మభూమి కమిటీతో అయినవారికే లబ్ది చేకూర్చితే జగన్మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హత గల ప్రతి ఒక్కరికి నవరత్నాలు అందించారన్నారు. అన్యాయంపై పోరాడే సమయంలో కేసులు తప్పవని వచ్చే ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తే నిస్వార్థంగా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. మనుజా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ప్రజలకు విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే జగన్మోహన్ రెడ్డి ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అంతకు ముందు అతిదులను నాగరాజ రెడ్డి దుశ్యాలువ, పుష్ప గుచ్చం తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ల ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఓం శక్తి ఆలయం లో భక్తి శ్రద్ధ లతో అమావాస్య పూజలు.

## కృపా కటాక్షానికి పాత్రులైన భవాని భక్తులు.



మదనపల్లె ఫిబ్రవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె పట్టణం న్యూ బై పాస్ రోడ్డు నందు గల ఓం శక్తి ఆలయం లో శుక్రవారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ ధర్మ కర్త అమృత వల్లి ఆధ్వర్యంలో జరిగిన పూజలకు అమ్మవారి మూలస్థానం మరమత్తురు నుండి వచ్చిన స్వాములు అమావాస్య పూజలు తో పాటు నవగ్రహ పూజలు, అష్ట దళ పూజ తో పాటు తొమ్మిది కళశాల తో గురుపుజా, హోమం, అభిషేకం భక్తి శ్రద్ధ లతో నిర్వహించడం జరిగింది. దింతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకోంది. పెద్ద సంఖ్యలో అమ్మవారి భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షానికి పాత్రులయ్యారు. అలాగే ప్రతినెల అమావాస్య మరియు పౌర్ణమి కి ప్రత్యేక పూజలు, హోమాలు జరుగుతాయని భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. అలాగే భవానీ దీక్ష లు చేపట్టే భక్తులు ఓం శక్తి ఆలయం మాలలు ధరించడం జరుగుతుందని ఆలయ ధర్మ కర్త లు పేర్కొన్నారు. కాగా అమ్మ వారి ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి భక్తులు ఆర్థిక సహాయ సహకారాన్ని అందించాలని కోరారు.

# వేగవంతమైన అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

## వారం రోజుల్లోనే 36వ వార్డులో రోడ్లు వేయిస్తున్నాం

## సహకరించిన మేయర్ కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వాసుపల్లి



(విశాఖపట్నం.ఫిబ్రవరి09, తరణం ప్రతినిధి)ప్రజా అవసరాలు ఏది కోరితే తక్షణమే అందివ్వడమే నాయకత్వ లక్షణమని.. జగనన్న మాకు నేర్పిన బోధన కూడా అదేనని దక్షిణం నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ స్పష్టం చేశారు. 36వ వార్డులో కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్, 30వార్డ్ కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం ల ఆధ్వర్యంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతవారం అధిక సంఖ్యలో స్థానికులు అభ్యర్ధన మేరకు 10.20 లక్షల వ్యయంతో ద్వారం వారి వీధి, 15 లక్షల నిధులతో కొత్త సాలిపేట వీధి సీసీ రోడ్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.అడిగిన వెంటనే వారంలోనే నిధులు విడుదల చేసిన నగర మేయర్ హరి వెంకట కుమారి కి కృతజ్ఞతలు తెలిపారు.సిసి రోడ్లు త్వరలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు,దక్షిణంలో ప్రతి వార్డుకి పది కోట్ల రూపాయల పైనే నిధులు విడుదలయ్యాయని,ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన నిర్మాణాలు మినహా మిగిలిన పనులు కూడా నెలల్లోనే అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 36వార్డ్ ప్రెసిడెంట్ మాసిపోగు రాజు, వైసీపీ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, వివిధ ఆలయాల చైర్మన్లు వడ్డాది దిలీప్, ఆనంద్, కార్యకర్తలు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు జూనియర్ కళాశాలలపై చర్యలుతీసుకోవాలి

## -పిడియస్ యు ఆధ్వర్యంలో ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ఆందోళన.
## -ఎటువంటి రసీదు ఇవ్వకుండా వసూలుచేసిన ఇంటర్ జూనియర్ కళాశాలలు.
## -ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు తీవ్రఅన్యాయం
## -పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి. శ్రీనాథ్ యాదవ్.




కడప , చిన్న చౌక్, ఫిబ్రవరి-09-(తరణం విలేఖరి)-జిల్లాలో ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడిన కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై విచారణ జరిపించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం పిడియస్ యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలో కడపనగరం,బద్వేల్,జమ్మలమడుగు,పులివెందుల,మైదుకూరు ప్రాంతాల్లో కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు సిండికేట్ అయి ఇంటర్ ప్రాక్టికల్స్ లో మార్కులు అధికంగా వేస్తామనిచెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరనుండి 1500 రూపాయలనుండి 2000 వేల రూపాయలు వరకు అక్రమంగా వసూలు చేశారని, ఎటువంటి రసీదుకూడా ఇవ్వలేదన్నారు. కావున ఆర్ఐఓ స్పందించి ఆయా జూనియర్ కళాశాలల చెందినవిద్యార్థుల దగ్గరికివెళ్లి విచారణ జరపాలన్నారు. విచారణ జరపడంవల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం ఆర్ఐవో బండి వెంకటసుబ్బయ్యకు వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు నగర నాయకులు మనోజ్,విష్ణు,నరసింహ,రాజా,అఫ్ఫాన్,బ్రహ్మయ్య, మహేష్, చంద్ర,బాబు,హర్ష తదితరులు పాల్గొన్నారు

# ప్రాణ రక్షణ ఎంతో ముఖ్యం

## వాహనదారులు అతి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి
## సీటు బెల్టు హెల్మెట్ తప్పనిసరి
## కడప జిల్లా డిటిసి మీరా ప్రసాద్
## బద్వేలు అర్బన్ సీఐ యుగంధర్
## బద్వేలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు






బద్వేలు ఫిబ్రవరి 9 తరణం ప్రతినిధిప్రాణ రక్షణ ఎంతో ముఖ్యం వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యం లేకుండా అతి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలి సీట్ బెల్ట్ హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి నిర్లక్ష్య డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం అని కడప జిల్లా డిటిసి మీరా ప్రసాద్ బద్వేలు అర్బన్ సీఐ యుగంధర్ బద్వేల్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు అన్నారు శుక్రవారం బద్వేలు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఆవరణలో యువ శక్తి ద్వారా సామాజిక మార్పు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు సమావేశంలో వీరితోపాటు బద్వేలు ఆర్టిసి మేనేజర్ శ్రీనివాసరావు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ రాంప్రసాద్ బద్వేలు మండల విద్యాశాఖ అధికారి చెన్నయ్య అతిథులుగా వచ్చారు ఈ సందర్భంగా వారు వేరు వేరుగా మాట్లాడుతూ సమాజంలో ఇప్పుడు ప్రతి ఒక్కరూ వాహనాలు నడుపుతున్నారని వాహనాలు నడిపేప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు గత ఏడాది కడప జిల్లాలో 300 పైగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం మరి కొంతమంది గాయాల పాలు కావడం జరిగిందన్నారు అన్ని శాఖల అధికారులు రోడ్డు ప్రమాదాలపై ఎప్పటికప్పుడు అనేక సమావేశాల ద్వారా చైతన్యం కల్పిస్తున్న చాలామంది పాత పద్ధతులను ఆలంబిస్తున్నారని వారు ఆవేదన చెందారు రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబానికి ఎంత నష్టమో వారు ఉదాహరణతో వివరించారు డ్రైవింగ్ చేసేవారు సరైన వయసు కూడా లేకుండా వాహనాలు నిర్లక్ష్యంగా నడుపుతున్నారని తెలిపారు ఎప్పటికప్పుడు తాము చర్యలు తీసుకుంటున్న యువతలో ఏమాత్రం మార్పు రావడంలేదని వారు ఆవేదన వ్యక్తపరిచారు తల్లిదండ్రులు చెప్పిన మాట విని నడుచుకోవాలని కోరారు సమావేశంలో పాల్గొన్న ప్రతి అధికారి డ్రైవింగ్ పై పలు సూచనలు జాగ్రత్తలు చేశారు

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

## డియంహెచ్ఓ నాగరాజు






సిద్ధవటం ఫిబ్రవరి 9(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని డియంహెచ్ఓ నాగరాజు తెలిపారు

మండల కేంద్రమైన సిద్ధవటం జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి కడప డియంహెచ్ఓ నాగరాజు హాజరై వైద్య శిబిరాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు కార్యక్రమంలో పలు రకాల రోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు వారికి డాక్టర్లు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవోఉమామహేశ్వరరావు,ఈఓపిఆర్డి పులిరాంసింగ్, కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పి.కొత్తపల్లి వైద్యాధికారిణి డాక్టర్ రంగలక్ష్మి, వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఖర్చు చేసే ప్రతి రూపాయి నమోదు చేయాలి..

## ఎన్నికల నోడల్ అధికారి బాపిరెడ్డి...




నెల్లూరు ఫిబ్రవరి 9(తరణం బ్యూరో )జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి మాస్టర్ ట్రైనర్స్ అందరూ ప్రిసైడింగ్ ,పోలింగ్ అధికారులకు క మంచి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి ఎన్. బాపిరెడ్డి చెప్పారు.శుక్రవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల నోడల్ అధికారులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల వ్యయం తదితర అంశాలపై రెండవ రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి మాట్లాడుతూ.. ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి ఎన్నికల ప్రవర్తన నియమావళిని గురించి పూర్తి స్థాయిలో తెలుసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఖర్చు చేసే ప్రతి రూపాయి నమోదు చేయాలని చెప్పారు. ఎన్నికల శిక్షణ తీసుకున్న మాస్టర్ ట్రైనర్లు క్రింద స్థాయి అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఎన్నిల్లో రాజకీయ పార్టీలు చేసే ఖర్చుల వివరాలు నమోదు గురించి జిల్లా సహకార శాఖ అధికారి తిరుపతయ్య పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ చిరంజీవి, జిల్లా సహకార శాఖ అధికారి ఎం.తిరుపతియ్య, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాధవరం 1 ఎస్సీ కాలనీ మహిళలకు చీరలు పంపిణీ



సిద్దవటం ఫిబ్రవరి 09 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్దవటం మండలం మాధవరం-1 ఎస్సీ కాలనీలో నిరుపేదలకు రాజంపేట, తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా నరహరి నేతృత్వంలో బాబు తో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో అన్ని మండలాల్లో గంటా నరహరి ఆదేశాలతో చీరలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమితో అధికారంలోకి రాబోతున్నామని ఆయన తెలియజేశారు మహిళల ఆదరణ చూస్తూ ఉంటే వైయస్సార్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు స్వీకరణ

ఒంటిమిట్ట ఫిబ్రవరి 9 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఒంటిమిట్ట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి ఎస్ రామచంద్ర అన్నారు. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఒంటిమిట్ట, కొత్త మాధవరం గ్రామ సచివాలయాలలో ఒక్కొక్క వాలంటరీ పోస్ట్ ఖాళీగా ఉన్నాయన్నారు. వీటిని ఎస్ సి మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 10 నుండి 11వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరించబడనని, ఫిబ్రవరి 12వ తేదీ దరఖాస్తుల పరిశీలించబడతాయని, ఫిబ్రవరి 13, 14వ తేదీలలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 15న సెలెక్ట్ అయిన వారి పేర్లు తెలుపబడునని, 16వ తేదీన నియామక పత్రం అందజేసి, శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని వారి కోరారు.

# పీవీకి భారతరత్న ఇవ్వడం తెలుగువారికి గర్వకారణం.

## కడప పార్లమెంట్ టిడిపిమైనార్టీ అధ్యక్షులు షేక్. ఖాదర్ బాషా




కమలాపురం, ఫిబ్రవరి 9(తరణం విలేకరి)మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణమని కడప పార్లమెంట్ టీడీపీ మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీవీ కు భారతరత్న రావడం పట్ల ఖాదర్ బాషా హర్షం వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలస్యంగా ప్రకటించినా సంతోషంగా ఉందని, పీవీ సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజల క్షేమమే పీవీ జీవితంగా భావించారని, దేశంలో సంస్కరణలకు ఆద్యుడు ఆయన అని కొనియాడారు. పీవీకి భారతరత్న రావడంతో తెలుగువారందరూ సంతోషిస్తున్నారని తెలిపారు.

# విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ




రాజంపేట ఫిబ్రవరి 9 (తరణం ప్రతినిధి)రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంచడం జరిగినదని కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్త మాట్లాడుతూ మానవ శరీరంలో నులి పురుగులు ఉండటం వలన రక్తహీనత ఏర్పడు ఉందని ,వీటి నివారణకు మాత్రలు వాడడంతో పాటు గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవటం , ఎల్లప్పుడూ శుభ్రమైన నీటిని తాగడం,ఆహారాన్ని ఎప్పుడూ కప్పి ఉంచటం , కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగడము, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన నిర్మూలించ వచ్చును అన్నారు. అనంతరం కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ అధికారి డాక్టర్ ఎల్ రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా తిన్న తర్వాత , మరుగుదొడ్డిని వాడిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్ర పరచుకోవాలని, బహిరంగ ప్రదేశములలో మల విసర్జన చేయకుండా ఎల్లప్పుడు మరుగుదొడ్డినే ఉపయోగించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకట నరసయ్య , పార్వతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన మనందరి భాధ్యత. ఆరోగ్యశ్రీ డి.సి.డాక్టర్ లోకవర్ధన్



రాయచోటి ఫిబ్రవరి09 తరణం ప్రతినిధి నులిపురుగుల నిర్మూలన మనందరి భాధ్యత అని అన్నమయ్య జిల్లా ఆరోగ్యశ్రీ డి.సి.డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినము సందర్భంగా చింతపర్తి గ్రామం లోని ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన పాల్గొని మధ్యాహ్నం భోజనం అనంతరం విద్యార్థులు కు ఆల్బ%శీ%డజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అంతకు ముందు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ విద్యార్థులు కు చేతుల శుభ్రత లోని 6 దశలను చేసి చూపించారు మరియు విద్యార్థులు చేత చేయించారు.నులిపురుగుల వల్ల రక్తహీనత కు గురి అయి మన శారీరక మానసిక పెరుగుదల కుంటు పడుతుంది, మెదడు చురుకుగా పని చేయాలంటే రక్తహీనత కు గురి కాకుండా సంవత్సరం లో రెండు సార్లు ఈ మాత్రలు తినాలని తెలిపారు. ఈకార్యక్రమంలో చింతపర్తి వైద్యులు డాక్టర్ వాసీమ్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,సి.హెచ్.ఓ.ఇందిరా,పర్యవేక్షకులు భానుభి పాల్గొన్నారు.

# గర్భవతులు తగు జాగ్రత్తలు పాటించాలి



ఒంటిమిట్ట ఫిబ్రవరి 9 తరణం విలేఖరి గర్భవతులు ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఒంటిమిట్ట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శ్వేత అన్నారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని పంచాయితీలలో గల గర్భవతులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హాజరై పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఆహార నియమావళి పై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యులు చెప్పిన సూచనలను తప్పక పాటించాలని వారిని కోరారు. వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గర్భవతులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారుల మెరుగైన ఆరోగ్యం కోసం నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

## కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు ఫిబ్రవరి 9(తరణం బ్యూరో )చిన్నారులు, కిశోర బాలల మెరుగైన ఆరోగ్యం కోసం ఆల్బెండజోల్ నులిపురుగుల మాత్రను తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు పొదలకూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసిన కలెక్టర్, నులిపురుగుల వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలను, మాత్రల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో రక్తహీనత నివారణ, బరువు తగ్గడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు వంటి ఆరోగ్య సమస్యల నివారణకు ఆల్బెండజోల్ నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా తీసుకునేలా తల్లిదండ్రులు,

ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈనెల 16న మరొకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాత్రలు వినియోగించాలన్నారు.ఒకటి నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు సగం టాబ్లెట్, 2-19 మధ్య వయసుగల వారికి ఒక మాత్ర అందించాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత మాత్రను నమిలి చప్పరించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, సమగ్ర శిక్ష ఏపిసి ఉషారాణి, హెచ్ఎం జ్యోతిర్మయి, డిప్యూటీ డిఇఓ లక్ష్మీ ప్రసన్న, డాక్టర్ సుధీర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దీపకళ, జయశ్రీ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# దగా డీఎస్సీ కాదు - మెగా డీఎస్సీ కావాలి

**-మెగా డిఎస్సిని వెంటనే విడుదల చేయాలి.**
**-డివైఎఫ్ఐ కడప నగరకమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఎదుట ఆందోళన.**
**-డివైఎఫ్ఐ మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి బి మనోహర్ డిమాండ్.**

కడప, చిన్న చౌక్, ఫిబ్రవరి-09-( తరణం విలేఖరి)- రాష్ట్రంలో ఖాళీగాఉన్న 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేయాలని డివైఎఫ్ఐ మాజీ జిల్లా ప్రధానకార్యదర్శి బి మనోహర్, నగర కార్యదర్శి డిఎం ఓబులేసులు డిమాండ్ చేశారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప నగరకమిటీ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఎదుట దగా డిఎస్సీ మాకొద్దు, మెగా డీఎస్సీ కావాలని,నిరుద్యోగులను మోసంచేసిన రాష్ట్ర ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ జిల్లాకార్యదర్శి బి మనోహర్, నగరకార్యదర్శి డిఎం ఓబులేసులు మాట్లాడుతూ డీఎస్సీ పోస్టుల సంఖ్యపెంచి, నోటిఫికేషన్ సమయం పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్య పరిష్కారం చేయకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను భిక్షమెత్తేలా చేసిందని అన్నారు. డిఎస్సీ పోస్టులు 25వేలకు పెంచి మెగా డిఎస్సీ విడుదల చేయాలని,117 జీవో రద్దు చేయాలని ఈ జీవో పేరుతో 3,4,5 తరగతులను హై స్కూళ్ళలో విలీనం చేస్తున్నాము అనిచెప్పడం ద్వార 1 /40

ఉండే టిచ్చర్ రెషియోను 3 నుండి 8 వ తరగతుల వరకు 1/53 గా 9,10 తరగతులను 1/60 టిచ్చార్ రేషియోగా మార్చి మాకు అదనంగా టిచర్స్ ఉన్నారు అనిచెప్పి సుమారు ప్రభుత్వ పాతలెక్కల ప్రకారం 25 వేల ఖాళీపోస్టులను 6100 కు కుదించి ప్రస్తుతం నోటిపికేషన్ ఇచ్చారని, కావున 117 జీవో రద్దు చేసి మొత్తం ఖాళీపోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చెయ్యాలని మరియు అప్రెంటిష్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. మెగా డిఎస్సీ కోసం లక్షలాదిమంది నిరుద్యోగులు ఎంతోకాలంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వాగ్దానాన్ని అమలు చేస్తారని ఎదురు చూసిన వారికి తాజాప్రకటన నిరాశపరిచిందని, వెంటనే మెగా డిఎస్సీ నిర్వహించాలని, రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీచేస్తామని ప్రకటించడం సరైనదికాదని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగాఉన్న

ఉపాధ్యాయ, విద్యా అనుబంధరంగాల పోస్టులన్నీ భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల




చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 10లక్షలకుపైగా నిరుద్యోగులు బిఈడి, టిటిసి పూర్తిచేసి అప్పులు చేసుకొని కోచింగ్ తీసుకుంటూ సంవత్సరాలుగా కాలం వెలగక్కుతూ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందా అని ఎదురు చూస్తున్నారని, కానీ రాష్ట్ర చరిత్రలో ఏనాడు లేని విధంగా ఈ ఐదు సంవ్సతరాల కాలంలో ఒక్క డిఎస్సీ కూడా ప్రకటించలేదని, సుదీర్ఘకాలంగా యువజన సంఘాలు, నిరుద్యోగ యువత పోరాడిన ఫలితంగా కంటి తుడుపు చర్యగా 6,100 పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారని ఇది డీఎస్సీ అభ్యర్ధులను మోసగించేచర్య అని, ప్రభుత్వం ప్రకటించిన సంఖ్యనుచూసి లక్షలాదిమంది యువత నిరుత్సాహం చెందుతున్నారని, ఇవి కూడా అన్ని జిల్లాలు, కేటగిరీలను సమగ్రంగా రూపొందించలేదని. ప్రకటించిన డిఎస్సీ లో కూడా అనేక నిబంధనలు పెట్టారన్నారు. ఎప్పుడో రద్దుచేసిన అప్రెంటిస్ విధానాన్ని పునఃప్రవేశపెట్టి రెండేళ్ళు గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించడం అన్యాయమని రాష్ట్రంలో వివిధరకాల ఉపాధ్యాయ పోస్టులు సుమారు 25 వేలు ఉన్నాయని, ఇవిగాక రానున్న జూన్లో మరిన్ని పోస్టులు ఖాళీ అవుతున్నాయని వీటన్నింటినీ దృష్టిలోపెట్టుకొని మెగా డిఎస్సీ ప్రకటించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ గా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ మాజీ జిల్లా నాయకులు పి వెంకటసుబ్బయ్య, పి చంద్రారెడ్డి, నగర ఉపాధ్యక్షులు విజయ్, నాయకులు ఉదయ్, వెంకటరామయ్య, మరియు డీఎస్సీ అభ్యర్ధులు శ్రీనివాస్, శివ, జాన్, సుంకన్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి విజయం సాధిస్తేనే బిసి ల సమగ్ర అభివృద్ధి సాధ్యం.

## టిడిపి బెస్త సాధికార సమితి జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్.

మదనపల్లె ఫిబ్రవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జయహో బీసీ సదస్సులు విజయవంతం కావడంతో అధికార వైకాపాలో అయోమయం నెలకొందని టిడిపి బెస్త సాధికార సమితి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ (ముంబై దుర్గా) పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట పార్లమెంట్, తంబళ్లపల్లి నియోజకవర్గం, పెద్దమండ్యంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇంచార్జ్ జి.శంకర్ యాదవ్ హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికలకు బీసీలను సమాయత్తం చేయాలని ఉద్దేశంతో అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో బీసీ సదస్సులను నిర్వహించాలని ఆదేశించారన్నారు. ఈ నేపథ్యంలో రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో అన్ని శాసనసభ నియోజక వర్గాల్లో ఈ సదస్సులు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. పెద్దమండ్యంలో జరిగిన బీసీ సదస్సుకు బీసీలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో బీసీలు ఏకతాటిపై నడిచి తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్, మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ, సగర రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపాక వేణుగోపాల్, ఎస్టీ సెల్ నాయకులు నటరాజ నాయక్, స్థానిక టిడిపి నాయకులు గంగాధర్, బిక్కా మధుకర్ యాదవ్, కాలేషా, చౌడప్ప, రామ్మోహన్, రెడ్డి శేఖర్ యాదవ్, అఖిలేష్ యాదవ్ మరియు మండల స్థాయి బీసీ నాయకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డిఈఓ ఆకస్మిక తనిఖీ

ఒంటిమిట్ట ఫిబ్రవరి 9 తరణం విలేఖరి ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కడప డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన పాఠశాలలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. సెలబస్ సకాలంలో పూర్తి చేయాలని, పదవ తరగతి విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మమ్మ, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

## పట్టుబడ్డ ఎంపిటిసిలు, కఠిన చర్యలు తీసుకోవాలి..స్థానికులు



పఠాన్ చేరు, ఫిబ్రవరి 09 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు గాను, స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తూ..ఫిబ్రవరి 07, 2024 ఇస్నాపూర్ గ్రామ పరిసర ప్రాంతాలలో అంజిరెడ్డి గ్రామ ఏంటీసీ కావడంతో అక్కడ కొంత స్థలాన్ని కబ్జా చేసుకొని రేకుల షెడ్డు నిర్మించి గత నాలుగు సంవత్సరాల నుండి చిన్న పిల్లల నుండి పెద్ద వారి వరకు తన రేకుల షెడ్డు లో అడుతు ఆడిస్తున్నాడు, పక్క సమాచారం మేరకు అక్కడికి చేరుకొని పరీక్షించగా ప్రభుత్వంచే నిషేదించబడిన మూడు ముక్కలాట (పేకాట) ఆడుతున్న సాయి రెడ్డి తండ్రి రామ్ రెడ్డి, వయస్సు 46 సంవత్సరాలు, వృత్తి: పెయింటింగ్, యం.శ్యామ్ తండ్రి చెన్నయ్య, వయస్సు 44 సంవత్సరాలు, వృత్తి, మేస్త్రి, గ్రామం చిట్కుల్, కృష్ణా రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి, వయస్సు 35 సంవత్సరాలు, వృతి వ్యాపారము, కె.విజయ్ కుమార్ తండ్రి సత్తయ్య, వయస్సు 30 సంవత్సరాలు, వృత్తి, డ్రైవర్, జి.మణికంఠ తండ్రి సత్యనారాయణ, వయస్సు, 25 సంవత్సరాలు, వృత్తి పేకాట, కె.శ్రీనివాస్ తండ్రి చెన్నయ్య, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి కాంట్రాక్టర్, కె.మల్లేశం తండ్రి కృష్ణ, వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: కూలిపని, జి.భగవత్ రెడ్డి తండ్రి అనంతరెడ్డి, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి: డ్రైవర్, ఒగ్గు సత్యం తండ్రి మల్లేశం, వయస్సు 42 సంవత్సరాలు, వృత్తిబీ వ్యాపారం, పి.చిన్నారెడ్డి తండ్రి హనుమంత్ రెడ్డి, వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తిబీ వ్యాపారం, బి.అంజిరెడ్డి తండ్రి నారాయణరెడ్డి, వయస్సు 53 సంవత్సరాలు, వృత్తి ఎంపీటీసీ ఇస్నాపూర్, శ్రీ రామ్ శర్మ తండ్రి ఉమేష్ శర్మ, వయస్సు 42 సంవత్సరాలు, వృత్తి, లేబర్, బీహార్ స్టేట్, ప్రస్తుత నివాసం ఇస్నాపూర్. అందరు ఇస్నాపూర్ గ్రామం, పఠాన్ చేరు మండలం, సంగారెడ్డి జిల్లా, మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి తొంభై ఆరు వేలు నాలుగు -బైక్ లు, పన్నెండు సెల్ ఫోన్లు, సీజ్ చేసి తదుపరి విచారణకై పఠాన్ చేరు పోలీసు స్టేషన్ కు తరలించడ మైనది, అంజిరెడ్డి ఎంపిటిసి ఆధ్వర్యంలో జరుగుతుంది అతనికి నచ్చినట్టుగా రాత్రి, పగలు మూడు ముక్కలే కాకుండా రాత్రంతా మందు తాగుతూ అసభ్య కార్యకలాపాలు కూడా నిర్వహించి నట్లు కొందరు అదే గ్రామస్తులు తెలియజేసారు. కబ్జా చేసిన స్థలం ఖాళీగా ఉండకుండా ఇలాంటి పనులకు ఉపయోగించుకున్నాడు అని గ్రామస్తులు తెలుపుచున్నారు. ఇలాంటి చట్టవ్యతిరేకమైన పనులపై నడుపవద్దు అని కోరుచున్నారు.

# నేతాజీనగర్ కాలనీలో స్వచ్ఛభారత్ నిర్వహించిన

## కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీనగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్, జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి కాలనీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో చౌరస్తాలో నిల్వ ఉన్న చెత్తను ఊద్చసీ చెత్తను తరలించారు. కాలనీలోని ప్రజలు తమ ఇంటి పరిసరాలలో ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేసుకోవాలని, చేసుకొని పక్షాన జిహెచ్ఎంసి సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. ఒకవేళ అలా చేయనిచో ఆ చెత్త పేరుకుపోయి దానిపై దోమలు ఈగలు వాలి మనకు మన చుట్టుపక్కల కాలనీ ప్రజలకు అనారోగ్య పాలు చేస్తాయి. ఇది దృష్టిలో ఉంచుకొని మీ ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్తా చెదారాన్ని శుభ్రపరచుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత మన ఆరోగ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే నరసింహ యాదవ్, టి.కుమార్ ముదిరాజ్, గోపాల్ యాదవ్, నాగరాజు, నగేష్ , శంకర్ నాయక్, పుష్ప రెడ్డి, సత్తెమ్మ, కాలనీ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేత

(మెదక్ జిల్లా) ఫిబ్రవరి 09 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలో ఉన్న జప్తి శివనూర్ గ్రామంలో శుక్రవారం నాడు ఎం ఎస్ ఎస్ ఓ ఎస్.కె రుక్మొద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి బిసి సెల్ అధ్యక్షుడు గంగబోయిన స్వామి గత ఎలక్షన్లో కాల్ ఫ్రాక్చర్ గురికాగా కుటుంబానికి నేడు 20వేల రూపాయలను ఆర్గనైజేషన్ ద్వారా అందించారు అదే గ్రామానికి చెందిన జెట్టి కమలమ్మ మరణించిన వారి కుటుంబానికి 5000 రూపాయలను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు ఆర్థిక సాయం పొందుకున్న కుటుంబాలు మైనంపల్లి రోహిత్ ఆర్గనైజేషన్ సమస్త కి కృతజ్ఞతలు తెలిపారు బిసి సెల్ అధ్యక్షులు గంగ బోయిన స్వామి మాట్లాడుతూగత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి పనిచేస్తున్నారని పార్టీ మీటింగ్ లోనే స్టేజి పై నుండి పడి కాల్ ఫ్యాక్టరీ ఇప్పటివరకు మూడు లక్షల రూపాయలు హాస్పిటల్ ఖర్చు అయిందని తెలిపారు మైనంపల్లి సోషల్ ఆర్గనైజేషన్ ద్వారా ఇప్పటివరకు 30 వేల రూపాయలు అందించారని పేర్కొన్నారు అందించినందుకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కి రుణపడి ఉంటామన్నారు ఇక ముందుకు నా కుటుంబ పోషణ కొరకు కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు కార్యక్రమంలో ఎం ఎస్ ఎస్ ఓ ఎస్కె రుక్మద్దీన్. కాంగ్రెస్ అధ్యక్షులు చందు పాషా. ఉపాధ్యక్షులు రాందాస్. ప్రధాన కార్యదర్శి



గణేష్ కుమార్. యూత్ నాయకులు గౌస్. సిద్ధిరాములు. వెంకటేష్. ఎస్టీ సెల్ అధ్యక్షులు బాల్య. శేఖర్ మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్. కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# పలు కాలనీలలో పర్యటించిన స్థానిక సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్.

## .మెట్టు కుమార్ యాదవ్



పఠాన్ చేరు, ఫిబ్రవరి 09 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలో శుక్రవారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించారు.జే.పి కాలనీ రోడ్ నెంబర్ -1లో డ్రైనేజీ బ్లాక్ అవ్వడం వల్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది అని సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్. పారిశుద్య కార్మికులను పురమాయించి సమస్యను దగ్గరుండి పరిష్కరించారు. అనంతరం భగత్ గల్లీలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "మైన్" డైమండ్ షో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, చందానగర్ షోరూములో ప్రదర్శన



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ చందానగర్ షోరూములో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ చందానగర్ షోరూములో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షో లో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు, ప్లాటినం ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూం లో ఫిబ్రవరి 09, 2024 నుండి ఫిబ్రవరి14, 2024 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ దీపక్ కుమార్ తెలియజెసారు.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు పది న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు, ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి వంద శాతం విలువ, బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బిఐఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యుఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమానాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ, జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్, మలబార్ గ్రూప్ కి సంబందించిన మూలమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామజిక సంస్థాగత బాధ్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారిత, ఇంకా పర్యావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరచుకుంటూ ఇండియా, కెనడా, యూకె, యుఎస్ఎ, సింగపూర్, మలేషియా, యుఎఇ, ఖతర్, కెఎస్ఎ, ఒమన్, కువైట్, బహ్రెయిన్ దేశాలలో 340 షోరూములతో విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని స్టోర్ హెడ్ దీపక్ కుమార్ తెలియజేసారు.

# పనులు సకాలంలో పూర్తి చేయాలి జిల్లా అధికారులతో సమావేశం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిర్మల్ ఫిబ్రవరి 9(తరణం బ్యూరో)జిల్లాలో మంజూరైన ఇంజనీరింగ్ పనులు సకాలం లో పూర్తి చేయాలని ఆర్ అండ్ బి , పంచాయితీ రాజ్, ట్రైబల్, జాతీయ రహదారులు, పరిశ్రమల శాఖ ల అధికారులను జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో.కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల ఇంజనీరింగ్ ఈ ఈ, డి ఈ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులను పనుల పురోగతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో ఇంజనీరింగ్ పనులు మంజూరు అయిన పనులలో ఎన్ని పూర్తయ్యాయని, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయని శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. మంజూరైన పనులన్నీ త్వరితగతిన పూర్తి చెయ్యాలని, ప్రోగ్రెస్ లో ఉన్న పనులను, గ్రామాల లోని తదితర పనులు అధికారులు పర్యవేక్షించి పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశం లో ఈ ఈ పంచాయితీ రాజ్ అధికారి శంకరయ్య, ఆర్ అండ్ బి అశోక్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవుల ఆత్మీయ సమ్మేళన పోస్టర్ ను అవిష్కరించిన వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి , ఫిబ్రవరి 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సాహిత్యం, కళలు, కళాకారులు, సామాజిక వేత్తలకు తెలంగాణ జన్మనిచ్చిందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లిలో సాహితి కారులను, కవులను, రచయితలను ప్రోత్స హించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో..ఫిబ్రవరి పది వ తేది శనివారం సాయంత్రం 4 గంటలకు జరిగే కవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ పోస్టర్ ను జగదీశ్వర్ గౌడ్ అవిష్కరించారు. ఈ ఆత్మీయ కవులు, కళాకారుల కలయికలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సాహితీ సాంస్కృతిక సేవా సమితి ప్రతినిధులు, కవులు డాక్టర్ ఆలపాటి, మోటూరి నారాయణరావు, రవీంద్రబాబు అరవా, జే.వి.కుమార్ చేపూరి, శరత్కవి, తదితరులు పాల్గొన్నారు.



# సీఐ సుధీర్ కుమార్ ని శాలువతో సత్కరించిన జిన్నారం నాయకులు



పఠాన్ చేరు, ఫిబ్రవరి 09 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండల నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ కుమార్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోరబోయిన నరేష్. జిన్నారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యనగండ్ల నరేందర్. ఈ కార్యక్రమంలో తోరి యాదగిరి, మల్లేష్ యాదవ్, రోయపల్లి రవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తరణం వైఎస్ఆర్/కడప 6 శనివారం 10 ఫిబ్రవరి 2024

# వికలాంగుడిని సన్మానించిన గోశాల ట్రస్ట్ చైర్మన్ నరసింహులు స్వామి



సిద్ధవటం ఫిబ్రవరి 9 (పత్రి శ్రీనివాసులు తరణం విలేఖరి) కడప చెన్నై జాతీయ రహదారి కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం నందు మాధవరం శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి గోశాల ట్రస్ట్ చైర్మన్ వెంకట నరసింహ స్వామి ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు,వికలాంగుడు పెండ్లిమర్రి మల్లేశ్వర రావు కు శాలువా కప్పి సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దానధర్మానిది చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో చాలామందికి పేదవారికి ఉచితంగా బెడ్ సీట్లు అలాగే చిన్నారులకు విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లు, బుక్స్ అందజేస్తున్నామన్నారు అంతేకాకుండా భక్తి భావం పెంపొందించేందుకు హనుమాన్ చాలీసా బుక్స్ ను కూడా అందించామన్నారు ఇలాగే ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలియజేశారు

# ఎన్నికల విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## ఆర్డీవో కిరణ్ కుమార్

## డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి

నెల్లూరు ఫిబ్రవరి 9(తరణం బ్యూరో )ఎన్నికల విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విధులకు సంబంధించి ఆయన సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల విది విధానాలు,తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ...నియోజక వర్గంలో 294 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పట్టణంలో మూడు,గ్రామీణ పరిధిలో 8, చిల్లకూరు, కోట, వాకాడు మండలాల్లో ఐదేసి చొప్పున, చిట్టమూరులో ఏడు కస్టర్లుగా విభజించామన్నారు. ఒక్కొక్క క్లస్టర్ అధికారి కనీసం 10 నుండి 13 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా జరిపేందుకు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ సమావేశంలో డీ.ఎస్పీ



నారాయణ రెడ్డి, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# లిటిల్ స్టార్ ఇంగ్లీష్, మ్యాథ్స్ మరియు సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో భారతి విద్యార్థుల ప్రతిభ



కమలాపురం, ఫిబ్రవరి 9(కరణం విలేఖరి) కమలాపురంమండల పరిధిలోని నల్ల లింగాయ పల్లెలో ఉన్న డి.ఏ.వి భారతి విద్యా మందిర్ విద్యార్థులు లిటిల్ స్టార్ ఇంగ్లీష్ మాథ్స్ మరియు సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చాటి బంగారు పతకాలు సాదించారు. అక్టోబర్ నెలలో సిల్వర్ జోన్ న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లిటిల్ స్టార్ ఒలంపియాడ్ ఇంగ్లీషులో ఎల్ కె.జి మరియు యూకేజీ నుండి 39 ఉంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. మాథ్స్ ఒలంపియాడ్ లో 34 బంగారు పతకాలు మరియు సైన్స్ ఒలంపియాడ్ లో 23 బంగారు పతకాలు సాధించారు. పాఠశాల ప్రిన్సిపాల్ యస్. కిషోర్ కుమార్ విద్యార్థులను అభినందించారు. హెచ్. ఆర్. చీఫ్ మేనేజర్ గోపాల్ రెడ్డి విద్యార్థులను మరియు ఉపాధ్యాయి ని లనుఅభినందించారు.

# నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో నులిపుగుల దినోత్సవము

## -జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్

పెండ్లిమరి ఫిబ్రవరి 09 ( తరణం విలేకరి)పెండ్లిమర్రి మండలంలోని నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా నులిపురుగులు వల్ల కలిగే నష్టాలను వివరించామని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, సి.హెచ్.ఓ మునిరెడ్డి అన్నారు. స్కూల్ పిల్లలను పరిశీలించి నులిపుగుల వలన కలిగే నష్టాలు రక్తహీనత, కడుపు నొప్పి, ఆకలి మంద గించడము, వాంతులు, వీరేచనాలు, మానసికంగా ఎదుగు దల లేక పోవడము వంటివి వస్తాయని అన్నారు. నులిపుగుల నివారణకు వ్యక్తి గత పరిశుభ్రత, చేతుల సుభ్రము చేసుకొనే పద్ధతులు గురించి వివరించారు.నందిమండలం ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని అంగన్వాడీ, ప్రాథమికపాఠశాల, హైస్కూల్ , ఇంటి వద్ద ఉన్న 1నుండి 19 సంవత్సరాల పిల్లలకు నులిపురుగులు నివారణకు ఆల్బండాజోలు 400 ఎం జి మాత్రలు 3245 పిల్లలకు గాను 3182 మంది పిల్లిలకు 98 శాతం పంపిణి చేసాము అని అన్నారు.



ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి పిహెచ్ఎన్ మార్గరేట్, ఎంపీ హెచ్ఈఓ రామ ప్రతాప్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు.

## అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.

మదనపల్లె ఫిబ్రవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ నందు 23 మంది కి ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసిన అనంతరం దృష్టి పరీక్షలు పూర్తి చేసుకొన్న వారిని శు క్రవారం వారి ఇండ్లకు పంపడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యం గా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అందత్వ సమస్యల తో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని చెప్పారు. తద్వారా వారు కంటి చూపు బాధలు నుండి బయట పడటం తో పాటు వారి జీవనానికి భరోసా కలుగుతుందని ఆశా బావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం రానున్న రోజుల్లో ను కొనసాగిస్తామన్నారు. అంతే కాకుండా శస్త్రచికిత్సలు చేయించు కోవడానికి ఆసుపత్రి కి వచ్చే పేదల కు ఉచిత భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంజెఎఫ్,



పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి, కోశాధికారి లయన్ సురేష్ ,లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ డాక్టర్ భాస్కర్ నాయుడు, మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నులిపురుగులను నిర్మూలిద్దాం



ఒంటిమిట్ట ఫిబ్రవరి 9 తరణం విలేఖరి అందరూ ఆల్బెండజోల్ మాత్రలను స్వీకరించి నులిపురుగులను పూర్తిగా నిర్మూలిద్దామని కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగుల వలన విద్యార్థులలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులలో రక్తహీనతను నియంత్రించడానికి, వ్యాధి నిరోధకతను మెరుగుపరచడానికి ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఇందుకోసం పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. నులిపురుగుల నుండి రక్షణకు గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, ఆహారాన్ని ఎప్పుడు కప్పి శుభ్రంగా ఉంచడం, శుభ్రమైన నీటిని తాగడం, కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగడం, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా ఉండడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఏదైనా తిన్న తర్వాత, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంటి జాగ్రత్తలను విద్యార్థులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్



రాజంపేట.ఫిబ్రవరి.9 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం మన్నూరులోని ఇండోర్ స్టేడియంలో రేపు 11వతేది ఆదివారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఇండోర్ స్టేడియం మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఇండోర్ స్టేడియం కమిటీ సభ్యులు వినోద్, షేక్ ముబారక్ శుక్రవారం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో యల్లటూరు శ్రీనివాసరాజు అందుబాటులో లేకపోవడంతో ఆయన సోదరుడు శివరామరాజుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. షటిల్ పోటీలు ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శివరామరాజు మాట్లాడుతూకమిటి సభ్యుల కోరికమేరకు రాజంపేట జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులకు మెదటి బహుమతి 8 వేలు, రెండవ బహుమతి 5 వేలు, మూడవ బహుమతి 3 వేలు, నాల్గవ బహుమతి 2 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. వచ్చిన క్రీడాకారులు అందరికీ భోజన వసతికూడా కల్పించడ%శీ% జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, నరేష్, కటారు బాబు, కెఆర్,రాజా ఆచారి, రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైనందుకు హర్షం.

## సిఐ టి యు కమలాపురం యూనిట్.

కమలావురం,ఫి బ్రవరి,9(తరణం విలేకరి)ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వర్క్ షాప్ విజయవాడల నందు జరిగిన సమావేశంలోకడప జిల్లా కమలాపురం ప్రాజెక్టు లో పనిచేస్తున్న కే స్వాతిని రాష్ట్ర కమిటీ తీసుకోవడం జరిగింది. ఈమె తీసుకోడాన్ని కమలాపురం ప్రాజెక్టు కమిటీ హర్షం ప్రకటిస్తున్నాం అని ప్రాజెక్టు అధ్యక్షురాలు వెంకటేశ్వర ప్రభావతి విజయ బారు అభినందించారు జిల్లాలో జరిగిన సమ్మె కాలంలో సమస్యల సమశీలంగా పోరాటాలు నిర్వహించి సమస్యల పైన స్పందించి ముందున్న స్వాతిని గుర్తించి. రాష్ట కమిటీలోకి తీసుకోవడం సిఐటియు అంగన్వాడి యూనియన్ కు మా ధన్యవాదాలు



# మన మొదటి ఓటు రాష్ట్ర అభివృద్ధి కె

## టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

రాజంపేట /నందలూరు. ఫిబ్రవరి. 9 ( తరణం ప్రతినిధి)ఆంధ్ర రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర అభివృద్ధి చేయగలిగే నాయకుడికి మన మొదటి ఓటు వేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. శు క్రవారం మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబియన్ అనే కార్యక్రమంలో భాగంగా బత్యాల భవన్లో ఫస్ట్ ఓటర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగలిగే నాయకుడు చంద్రబాబు అని 2024



ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలన్న విద్య, ఉపాధి ,వైద్య, భద్రత అందించగలిగే నాయకుడే చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ ఛాంపియన్లు పసుపులేటి ప్రవీణ్ , శ్రీను ,జ్యోతి శివ, నవీన్ ,శివ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం.

### ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.





రాయచోటి ఫిబ్రవరి09 తరణం ప్రతినిధి "ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం" అని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులిపురుగుల వలన విద్యార్థులలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. విద్యార్థులలో రక్తహీనతను నియంత్రించడానికి, వ్యాధి నిరోధకతను మెరుగుపరచడానికి ఆల్బెండజోల్ మాత్రలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఇందుకోసం పాఠశాలలోని 564 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నులిపురుగుల నుండి రక్షణకు గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, ఆహారాన్ని ఎప్పుడు కప్పి శుభ్రంగా

ఉంచడం, శుభ్రమైన నీటిని తాగడం, కూరగాయలు, పళ్ళను శుభ్రమైన నీటితో కడగడం, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయకుండా ఉండడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఏదైనా తిన్న తర్వాత, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవడం వంటి జాగ్రత్తలను విద్యార్థులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వరలక్ష్మి, ఆశావర్కర్ లక్ష్మీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు ఘంటసాల వెంకటేశ్వర రావు 50 వ వర్ధంతి

రాజంపేట.ఫిబ్రవరి.9 (తరణం ప్రతినిధి) సుమధుర గాయకుడు దివంగత ఘంటసాల వెంకటేశ్వర్ రావు 50 వ వర్ధంతి సందర్భంగా అమరగాయకులకు ఘన నివాళిని సమర్పించే కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 10.30కు నిర్వహిస్తామని ఎస్ కళాంజలి తెలిపారు , ఈ కార్యక్రమానికి ఘంటసాల అభిమానులు హాజరు కావాలన్నారు.

# ఎలక్షన్ డీఎస్సీ మాకొద్దు

### -కలెక్టర్ కార్యాలయంలోకి దూసుకెళ్లిన విద్యార్థిపరిషత్ కార్యకర్తలు.




కడప, చిన్నచౌకు, ఫిబ్రవరి-09-( తరణం విలేఖరి)-ఎలక్షన్ డీఎస్సీ మాకొద్దని కడప కలెక్టర్ కార్యాలయంలోకి ఏబీవీపీ కార్యకర్తలు దూసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డీఎస్సీ కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నారని,రెండు రోజులక్రితం 6100 పోస్టులు భర్తీచేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ అంటూ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి మా ప్రభుత్వం భర్తీ చేస్తుందని నిరుద్యోగులకు హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈరోజు 6100 పోస్టులు ఖాళీగా ఉన్నాయని నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో లక్షలమంది నిరుద్యోగులు బీఈడీ, టిటిసి పూర్తిచేసే అప్పులు చేసుకొని కోచింగ్ సెంటర్లో సంవత్సరాలకొద్ది నోటిఫికేషన్ వస్తుందని ఎదురుచూస్తున్న రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్రప్రభుత్వం చెవిలోపూలు పెట్టిందని ఈ సందర్భంగా విమర్శించారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డీఎస్సీ విడుదల చేయకుండా నిరుద్యోగ యువతను 6100 భర్తీచేస్తామని ప్రకటించి నిరుద్యోగులని రాష్ట్రప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 27 వేల పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తున్నదన్నారు. లేనిపక్షంలో ముఖ్యమంత్రిని అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యసమితి సభ్యులు పెంచలయ్య, జిల్లా కన్వీనర్లు జేపీ నాగిరెడ్డి,అభిలాష్,స్కూల్ కన్వీనర్ సాయి హితేష్, గౌతమ్, షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా లో హర్ దిల్ మే వైయస్సార్

### హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమం జయప్రదం.
### రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం
### అందుకొన్న జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా.



మదనపల్లె ఫిబ్రవరి 9, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అన్నమయ్య జిల్లా లో హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమాన్ని విజయ వంతం గా నిర్వహించి జయప్రదం చేసి నందుకు గాను రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి చేతులు మీదుగా అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ కరీముల్లా ప్రశంసా పత్రం అందుకొన్నారు. శుక్రవారం తిరుపతి నందు మంత్రి కార్యాలయంలో జరిగిన కార్యక్రమం నందు ప్రశంస పత్రాన్ని ఎస్ ఏ కరీముల్లా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఏ కరీముల్లా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి, వైయస్సార్సీపి ప్రభుత్వ సలహాదారు మరియు ప్రధాన కార్యదర్శి సజ్జల రామ కృష్ణారెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ వి. ఖాదర్ బాషా లు సంతకం చేసిన ప్రశంసా పత్రం మంత్రి చేతుల మీదుగా అందుకోవటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్నమయ్య జిల్లాలో ముస్లిం మైనార్టీలకు సమగ్రంగా వివరిస్తూ కరపత్రాల ద్వారా ప్రతి గడపకు చేర్చి నందుకు గాను తనకు ఈ ప్రశంస పత్రం రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా మసీదులు, దర్గాలను సందర్శించి స్థానిక కమిటీ పెద్దలను కలిసి వారి ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడడం జరిగిందన్నారు. జిల్లాలో ముస్లిం మైనారిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ల సహాయ సహకారాలతో పాటు మిగిలిన ఎమ్మెల్యేలు మరియు పార్టీ నాయకులతో కలసి వారి సహకారం తో హర్ దిల్ మే వైయస్సార్, హమ్ సబ్ జగన్ కే సాత్ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని గుర్తు చేశారు. అంతే కాకుండా త్వరలో జరిగే శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లోను ముస్లిం మైనారిటీల పక్షపాతిగా అన్నమయ్య జిల్లా లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మరోసారి విజయం సాధించడానికి తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ఖాదర్ బాషా, ఇరిగేషన్ స్టేట్ డైరెక్టర్ రవిచంద్రా రెడ్డి, కాణిపాకం ఆలయ ఏమిటి డైరెక్టర్ నరసింహులు శెట్టి లు పాల్గొన్నారు.

# గారడీలు కట్టిపెట్టు 10 సంవత్సరాల లెక్కలు తేల్చండి

### ఏఐఎస్ఎ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్



రాయచోటి ఫిబ్రవరి 09తరణం ప్రతినిధి గారడీలు కట్టిపెట్టి గత పది సంవత్సరాలుగా దేశంలోని యువతకు బిజెపి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారంరాయచోటి పట్టణంలో యంగ్ ఇండియా రెఫరెండం కార్యక్రమం మూడవ రోజు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఎ)జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై యంగ్ ఇండియా రెఫరెండం కార్యక్రమం జాతీయస్థాయిలో అన్ని యూనివర్సిటీలలో నిర్వహించడం జరుగుతోందన్నారు.బిజెపి ప్రభుత్వం వచ్చి పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ నిరుద్యోగం దేశంలో తాండవిస్తోందని,కేంద్ర ప్రభుత్వం లోని వివిధ శాఖలలో దాదాపు 30 లక్షలు ఉద్యోగ నియామకాలు జరగకుండా ఖాళీగా ఉన్నాయన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే చదువులు పూర్తయిన నిరుద్యోగ యువతీ,యువకులు ఏమైపోవాలన్నారు.దేశవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో రాజకీయ ప్రేరేపితలకు అవకాశాలు కల్పిస్తున్నారని,అర్హతలతో ఏమాత్రం సంబంధం లేకుండా నియామకాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక వ్యవస్థ,విద్యారంగం,ఉపాధిరంగం,ప్రజాస్వామ్యం తీవ్ర సంక్షోభానికి గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థని కాపాడుకోవడానికి రిజర్వేషన్లను పునరుద్ధరించి,దాని పరిధిని పెంచడానికి విద్యావ్యవస్థలో శాస్త్రీయ పరిశీలన పెంచడానికి కృషి చేస్తున్న ఏఐఎస్ఎ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో అన్ని యూనివర్సిటీలలో ఈ యంగ్ ఇండియా రెఫరండం కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.భవిష్యత్తులో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నిరుద్యోగ యువతీ,యువకులు మేల్కొని ఈ గారడీల ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ ఏరియా అధ్యక్షులు రెడ్డి మహేష్,సంతోష్,నిరంజన్,దర్బార్,మహమ్మద్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# కనీస సామర్థ్యాల సాధనకు, అభ్యసనాభివృద్ధికి 'లిప్'

### - రాష్ట్ర పరిశీలకులు ఉపేంద్రారెడ్డి వెల్లడి.



రాయచోటి ఫిబ్రవరి09 తరణం ప్రతినిధి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు, కనీస సామర్థ్యాల సాధనకు అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని (లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం- లిప్) చేపట్టినట్టు రాష్ట్ర పరిశీలకులు ఉపేంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఆయన సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య చేస్తున్న మాదిరి పాఠ్య బోధనను ఆసక్తిగా గమనించారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ప్రగతి పై సామర్థ్యాలపై పలు ప్రశ్నలు వేశారు. విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి ఒక విద్యార్థి లైబ్రరీ నుండి పుస్తకాలను తీసుకుని విస్తృతంగా చదవాలన్నారు. చదివే అలవాటు పెంపొందడం వలన సబ్జెక్టు వారీగా సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి అభ్యసనాభివృద్ధి కార్యక్రమం పై పలు సూచనలు చేశారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు వార్షిక, పాఠ్య ప్రణాళిక, పీరియడ్ ప్రణాళికలను కలిగి ఉండాలన్నారు. సబ్జెక్టుల వారీగా నిర్దేశించిన సామర్థ్యాలను పరీక్షించి పిల్లల ప్రగతిని రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు నెలవారీగా నిర్వహించే పాఠశాల స్థాయి సమీక్షా సమావేశంలో పిల్లల ప్రగతిపై చర్చించాలన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఏ ఎం ఓ రామకృష్ణ, అసిస్టెంట్ ఏఎంవోలు రామాంజుల్ రెడ్డి, సమీవుల్లా, డిస్టిక్ కోఆర్డినేటర్ రెడ్డయ్య, ఎంఈఓలు బాలాజీ నాయక్, రమాదేవి, శ్రీనివాసులు , లిప్ ఆర్పీలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

# అరాచకాలు, అల్లర్లు సృష్టించి కేసులు పెట్టించేది టి డి పి నే...

### 2015 రాయచోటి బక్రీద్ సంఘటన కేసును పూర్తిగా కొట్టేసిన గౌరవ న్యాయస్థానం...
### ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి ఫిబ్రవరి09 తరణం ప్రతినిధి అరాచకాలు, అల్లర్లు సృష్టించి కేసులు పెట్టించేది టిడిపి నేనని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం శాంతికి, మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు. భద్రత,భరోసా, ప్రజలకు మేలు చేసేది వైఎస్ఆర్ సిపినేనని ఆయన స్పష్టం చేశారు.తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ఎన్నో అరాచకాలునుచూసామన్నారు. శాంతికి విఘాతం కల్గించిన పరిస్థితులుం దేవన్నారు. రాయచోటి పట్టణంలో 2015 లో బక్రీద్ పండుగ సందర్భంగా అప్పటి ప్రభుత్వం విపరీతంగా అరాచకాలు సృష్టించి 53 మంది అమాయకులపై 147,148,341,186,188,353,435,332,307 149 ఐ పి సి సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి వారి భవిష్యత్తుకు ఆటంకం కల్గించారన్నారు.ఆ సంఘటనలో వీరెవరూ లేకపోయినా కేసులలో ముద్దాయిలుగా చేశారన్నారు. వారు పాస్ పోర్ట్ పొందుటకు గాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాలును చేపట్టుటకు ఆటంకాలు కల్గించారన్నారు.43మంది పైన కూడా వేరేరకమైన కేసులు బనాయించారన్నారు. 53 మందిపైన అటెంప్ట్ మర్డర్ తదితర భయానక సెక్షన్ల క్రింద ఇరికించారన్నారు.ఆసమయంలో తాను ప్రతి పక్షంలో ఉన్నానని, వీరికి మద్దతుగా అప్పటి డి జి పి ని కలిసి అమాయకులైన వీరిపై ఎటువంటి కేసులు, చర్యలు చేపట్టవద్దని ఒత్తిడి చేసిన విషయం అందరికీ తెలుసునన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సంఘటనలో అమాయకులైన యువకులు ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్న విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి జగన్ గారి దృష్టికి తీసుకెళ్లానన్నారు. జరిగిన సంఘటన పై ప్రభుత్వం పోలీసు నివేదికను తెప్పించుకుని ప్రభుత్వం రెండు జి ఓలు ఇచ్చిందన్నారు.ఇది చూసి ఓర్వలేక సదరు జిఓలపై కొందరు కోర్టులో వేసి ఆటంకం కల్గించారన్నారు. అనేక మార్లు వాస్తవ విషయాలను కోర్టుకు తీసుకెళ్లిన నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన జిఓలను సమర్థించి, ఆమోదించి ఈ కేసులను పూర్తిగా కొట్టివేసిందన్నారు. గౌరవ కోర్ట్ నిర్ణయంతో ఇంతమంది యువకులకు న్యాయం,మేలు జరగడంపై సంతోషంగా ఉందన్నారు. సదరు కేసులోని నిందితులకు వారి భవిష్యత్తు దృష్ట్యా సమయం వృధా కానీయకుండా,రూపాయి ఖర్చు కానీయకుండా బాధ్యతగా పని చేసామన్నారు.రాజకీయంగా పదవులు, అధికారం ముఖ్యం కాదని, ప్రజల శ్రేయస్సే ముఖ్యమన్న ఉద్దేశ్యంతో పనిచేస్తున్నామన్నారు.కొంతమంది రాజకీయంగా ఎదుర్కోలేక, మంచి పనులు చేయలేక, పసలేని విమర్శలు చేస్తున్నవాటిని తాను పట్టించుకోనన్నారు.ప్రజలకు మంచి,న్యాయం,మేలు జరిగే విషయంలో ఎల్లవేళలా తోడుంటానన్నారు.బాధ్యత, లక్ష్యంతో పనిచేయాలన్న విషయాలను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ,తన తండ్రి మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి,సీఎం జగన్ గార్ల స్ఫూర్తితో తాను నేర్చుకున్నానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.భవిష్యత్తులో యువత సంఘ విద్రోహ శక్తులను పారదోలాలని, క్రమశిక్షణ,గొప్ప ఆశయాలతో ఉన్నత,ఉత్తమ స్థాయిలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రౌడీయిజం, అల్లర్లుకు ఎక్కడా ఆస్కారం లేకుండా ప్రతి ఒక్కరమూ పూర్తి బాధ్యతగా వ్యవహరిద్దామనిశ్రీకాంత్ రెడ్డి కోరారు.

10.02_Thur-Tharanam 1-8.qxd 2/9/2024 7:30 PM Page 8



# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం

(విశాఖపట్నం.ఫిబ్రవరి09, తరణం ప్రతినిధి)నులి పురుగుల బారిన పడిన పిల్లలు శారీరకంగా, మానసికంగా బలహీన పడతారని, పిల్లల్లోనులి పురుగుల నివారణ సమస్య కోసం తప్పనిసరిగా నులిపురుగుల నివారణకు వినియోగించే ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.జయ అన్నారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకునిజరిగిన కార్యక్రమంలో భాగంగా 19 ఏళ్లలోపు పిల్లందరికి ఆల్బెండజోల్ మాత్రలు చప్పరించి మింగేలా చూడాలని,ఈమాత్ర తీసుకోవడం ద్వారా ఎలాంటి దుష్పరిణామాలు ఉండవని, జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పోల ఉమామహేశ్వరరావు, డాక్టర్ టి .శామ్యూల్ దేవిడ్ రాజ్, డాక్టర్ జి. వి. ప్రతాప్, డాక్టర్ బి. లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్న 19 సంత్సరాల లోపు విద్యార్థిని ,విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను కళాశాల వైస్ ప్రిన్సిపల్ , ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లు పంచిపెట్టారు.




# వృద్ధ, అనాథ ఆశ్రమాల ఆవశ్యకత ఎంతో పెరిగింది

## శ్రీమతి మాదిరెడ్డి అన్నపూర్ణమ్మ వర్ధంతి కార్యక్రమంలో నిమ్మరాజు





గుంటూరు, ఫిబ్రవరి 8( తరణం ప్రతినిధి)కారణాలు ఏమైనప్పటికీ కాలమాన పరిస్థితుల్లో అటు ప్రాథమిక విద్యాసంస్థలతో పాటు ఇటు వృద్ధ, అనాథ ఆశ్రమాల ఏర్పాటుకు ప్రభుత్వంతో పాటు దాతలు, సేవానిరతులు ముందుకు రావాల్సిన అవసరం

ఉందని సీనియర్ జర్నలిస్టు, టెలికాం సలహా కమిటీ ఉమ్మడి గుంటూరు జిల్లా సభ్యుడు నిమ్మరాజు చలపతిరావు పిలుపునిచ్చారు. నల్లపాడు పరిధిలోని పేరేచర్లలో శ్రీ సాయినాథ్ వృద్ధుల ఆశ్రమంలో వైయస్సార్సీపి అధ్యాపక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి దివంగత మాదిరెడ్డి అన్నపూర్ణమ్మ తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి అన్నపూర్ణమ్మ గారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభోపన్యాసం చేసిన శ్రీనివాస్ రెడ్డి తన తల్లి తనకు నేర్పిన సేవాగుణం వల్లే ఈ కార్యక్రమాలు అని చాలా ఆనందంతో చేయగలుగుతున్నానని అన్నారు. క్రమం తప్పకుండా ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి అమ్మతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనకు స్పూర్తిగా నిలిచారని శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యఅతిథి ఏసీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టరు పోలే ముత్యం మాట్లాడుతూ దేవుడు లేడనే హేతువాదులు ఉన్నారని కానీ అమ్మలేదనే వాడు లేడని, అలాంటి అమ్మ జ్ఞాపకార్థం ప్రతి ఏటా పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి అభినందనీయుడని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు మాట్లాడుతూ పాశ్చాత్య దేశాల్లో వృద్ధుల ఆశ్రమాలు కానరావని, ప్రపంచానికి సంప్రదాయాలు నేర్పిన భారతదేశంలో ఆశ్రమాలు ఉండటం దురదృష్టకరమని, ఇలాంటి పరిస్థితుల్లో శ్రీనివాసరెడ్డి లాంటి మంచి మనసున్న వ్యక్తులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.స్థానిక కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తనకు తండ్రి సమానులైన మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేసే మంచి పనులు తన రాజకీయ ప్రయాణంలో తనకు ఎంతో స్పూర్తినిస్తున్నాయని, ఆయన మా అందరికీ ఆదర్శనీయమని అన్నారు. శ్రీనివాసరెడ్డి తండ్రిగారైన మాదిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తన జీవిత భాగస్వామి జీవించి ఉన్నంతకాలం కంటికి రెప్పలా నా కుమారుడు చూసుకున్నాడని ఇలాంటి మంచి మనసు ఉన్న బిడ్డ దొరకటం మా అదృష్టమని అన్నారు.అన్నదానం , నిత్యవసర సరుకుల పంపిణీ శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు, అతిధుల చేతుల మీదుగా అందజేశారు .ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి భార్య లక్ష్మీ రాజేశ్వరి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు సత్యనారాయణ, తులసి, అరుణ కుమార్, స్థానికులు రాజారెడ్డి, దొడ్డా అంజిరెడ్డి, సాంబమ్మ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయిలో విస్తృతంగా జనంలో జనసేన

రాజంపేట. ఫిబ్రవరి.9 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా (ఉమ్మడి కడపజిల్లా) రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు యల్లటూరి శ్రీనివాసరాజు చేపట్టిన జనంలో జనసేన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వీరబల్లి మండల పరిధిలోని గుఱ్ఱప్పగారిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో పలు గ్రామాల్లో ఇంటింటికి జనంలోకి జనసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాజంపేట అసంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ జనసైనికులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు ప్రతినిత్యం ప్రజలలో ఉంటూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడప వద్దకు తీసుకెళ్లి జనసేన ఎన్నికల గుర్తు గాజు గ్లాసు గుర్తును, అదేవిధంగా జనసేన అధినాయకత్వాన్ని గుర్తించాలని ఒక అవకాశం ఇవ్వాలని కోరుతూ కరపత్రాలను పంచడం జరుగుతుందన్నారు. లో జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వం ద్వారా సమస్యలు అనింటికి పరిష్కారం చేస్తామని జనసేన నాయకులు రామ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దినేష్,పవన్, సురేష్, నగేష్, నరసింహులు, శివానంద్, రవి యల్లప్ప, బంగారప్ప, శివ, జయపతి, రాజారాం, రమేష్, లక్ష్మంపతి, రాజానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం గావ్ చలో అభియాన్ కార్యక్రమం

రాజంపేట.ఫిబ్రవరి.9 (తరణం ప్రతినిధి)రాజంపేటలోని బోయినపల్లి మరియు మదన గోపాలపురం లోని ఎస్సీ ఎస్టీ కాలనీలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమం బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పునగాని పాపయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి పిలుపుమేరకు రాష్ట్రంలోని 21 వేల గ్రామాల్లో నేడు ఒకేసారి పల్లెకు పోదాం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి ప్రజలకు సంక్షేమ పథకాలు గురించి వివరించడం ప్రతి ఇంటింటికి కమలం గుర్తును తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల్లో నరేంద్ర మోడీ ఒక అవినీతి ఆరోపణ లేకుండా స్వచ్ఛమైన నీతివంతమైన పాలన సాగిస్తూ అనేక సమస్యలు పరిష్కరించడం జరిగింది కాశ్మీర్లో 370 ఆర్టికల్ గాని అయోధ్యలో రామాలయం నిర్మించడంలో గాని, ప్రజలకు ఉచితంగా బీన్స్ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ఇవ్వడం గానీ, ప్రధానమంత్రి ఆరోగ్య భీమా పథకం ద్వారా దేశంలో ఎక్కడైనా చూపించుకునే వెసులుబాటు కల్పించడం, పేద ప్రజలకు ఉచితంగా గ్యాస్ ఇవ్వడం, మహిళలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సరఫరా చేయడం రైతులకు కిసాన్ సన్మానిధి ద్వారా 6000 ఇవ్వడం ఇలా అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని కావున ఆంధ్రప్రదేశ్ లో బిజెపికి ఒకసారి అవకాశం కేంద్రంలో మోడీకి మరొకసారి అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ బిజెపి సీనియర్ నాయకులు మృగరాజు రమణయ్య గారు పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు బిజెపి పార్లమెంట్ నాయకుడు తోట నగేష్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గంజాయితో దొరికిన ఇద్దరు దుండగులు అదుపులోకి తీసుకున్న..చందానగర్ పోలీసులు





శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 09 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరి 08, 2024 న 5.45 గంటలకు ఎస్ ఐ నల్లగండ్ల సర్కిల్ లో, శేరిలింగంపల్లి దగ్గర 6.30 గంటలకు వాహన తనిఖీ చేస్తుండగా ఎన్ శ్రీధర్, సిబ్బందితో కలిసి నిందితులు ఏ-1, ఏ-2 బ్యాగులతో సహా ఆటో దిగి పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకోగా వారి వద్ద రెండు పాలిథిన్ బ్యాగులు ఉన్నాయి. బ్యాగులను తనిఖీ చేయగా గంజాయి కనిపించింది. విచారణలో, వారు నేరాన్ని అంగీకరించారు, ఏ-1, ఏ-2 స్వాధీనం చేసుకున్న సుమారు 4.1 కిలోల బరువున్న ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, సామ్‌సంగ్ మొబైల్ ఫోన్ స్కై బ్లూ కలర్ ఇక్కడ ఏ3 విశ్వ, సీలేరు, భద్రాచలం పరారీలో ఉన్నాడు ఏ-1కి అదే సరఫరా చేయడానికి ఉపయోగిస్తారు. తర్వాత ఏ-1, ఈ-2ని శుక్రవారం జ్యుడీషియల్ కస్టడీకి పంపిన పోలీసులు.నిందితుల వివరాలు ఏ1 బాదల్ రూట్, గోకుల్ రౌట్, వయస్సు 24 సంవత్సరాలు, డ్రైవర్, మర్రిగూడ, మల్లాపూర్ గ్రామం, శ్రీనివాస్ హోటల్ దగ్గర, అశోక్ నగర్, కాప్రా, మేడ్చల్-మలక్జిగిరి జిల్లా ఏ2 ముమ్మడి విష్ణు వర్ధన్ రెడ్డి తండ్రి ప్రశాంత్ రెడ్డి, వయస్సు 19 సంవత్సరాలు, డ్రైవర్, ఇంటి నెంబర్ 3-7-92/1, మల్లాపూర్ విల్, అశోక్ నగర్, కాప్రా, మేడ్చల్-మలక్‌జిగిరి జిల్లా. కేస్ నమోదు చేసి విచారణ చేస్తున్న చందానగర్ పోలీసులు.

# బ్లైండ్ స్కూల్ పరిసర ప్రాంతాలలో "బాబూ షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ"

## -కడప అసెంబ్లీ ఇన్చార్జి ఆర్ మాధవి రెడ్డి



కడప ఫిబ్రవరి 09 (తరణం బ్యూరో)శుక్రవారం నాడు కడప అసెంబ్లీ ఇన్చార్జి ఆర్ మాధవి రెడ్డి , జనసేన ఇంచార్జి సుంకర శ్రీనివాస ,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి కలిసికడప నగరంలోని 9 వ డివిజన్ బ్లైండ్ స్కూల్ పరిసర ప్రాంతాలలో ఇంటింటికీ తిరుగుతు చంద్రబాబు గారి ప్రభుత్వం లో బాబూ షూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రవేశ పెట్టే ఆరు పథకాలను ప్రజలకు వివరిస్తు వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి,హరి ప్రసాద్,వికాస్ హరి, శివాకొండా రెడ్డి,అస్సాం నరసింహ రెడ్డి,గౌతమ్ రవి శంకర్ రెడ్డి, సునీత, .తెలుగుదేశం , జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాండెడ్ లేబర్ నిర్మూలన దినం

## -జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ "




కడప, ఫిబ్రవరి 9 (తరణం ప్రతినిధి)2024 ఫిబ్రవరి 9 వ తేదీన కడప నగరం లో ఉన్న మున్సిపల్ హై స్కూల్ మెయిన్, మద్రాస్ రోడ్ కడప నందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ "బాండెడ్ లేబర్ నిర్మూలన దినం" ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాండెడ్ లేబర్ నిర్మూలన దినం ప్రాముఖ్యతను తెలియజేశారు, బాండెడ్ లేబర్ యాక్ట్: 1976లో భారతదేశంలో బాండెడ్ లేబర్ సిస్టమ్‌ను రద్దు చేయడానికి "ది బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబోలిషన్) యాక్ట్, 1976" అనే చట్టం రూపొందించబడింది అని అన్నారు. వెట్టిచాకిరి నిర్మూలన, నిర్బంధ ఉచిత విద్య, చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్:1098, 15100, చైల్డ్ రైట్స్, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి చదివిన సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి, ప్రాథమిక హక్కులు మరియు విధులు మొదలగు అంశాలను వివరించారు.బాండెడ్ లేబర్ నిర్మూలన దినము సందర్భంగా పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రొహిబిషన్ ఆఫీసర్ జి. చెన్నారెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వివి సాంబశివరావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి.శ్రీనివాసులు, మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి.నారాయణ, ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జి.సునీత, మున్సిపల్ హై స్కూల్ మెయిన్ హెడ్మాస్టర్ పి.నాగమణి, ప్రెసిడెంట్ క్యాండిల్ ఆర్గనైజేషన్ ఎన్జీవో ఎం.అజయ్ కుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.